

# బింబ ప్రతిబింబాలు

పాలడుగు
వెంకటేశ్వరరావు

రాత్రి లక్ష్మీపతి ఇల్లు చేరుకునే సరికి పొద్దు పోయింది. అంతదాకా క్లబ్బులో పేకాడేవాళ్ళ దగ్గర కూర్చుని ఆట చూసి ఇల్లు చేరుకున్నాడు. చేతిలో డబ్బు లేనందువలన ఆడటం వీలవలేదు. ఒకప్పుడు లక్ష్మీపతి అంతకంటె పెద్ద పెద్ద ఆటలు ఆడిన మనిషే. సుబ్బరాజు గదిలో వందలకి వందలు మార్చాడు, లక్ష్మీపతి ఆ రోజుల్లో. ఇవాళటికి 'క్లబ్బులో ఆట'ని మాత్రం చూసి తృప్తిపడాల్సి వచ్చింది.

ఏనాటికయినా తిరిగి ఆరోజులు తను చూస్తాడన్న నమ్మకం లక్ష్మీపతికి వుంది.

లక్ష్మీపతి కాళ్ళు కడుక్కుని వచ్చేసరికి రెండోకూతురు శ్యామల అన్నం వడ్డించి తండ్రిని భోజనానికి పిల్చింది. పీటమీద కూర్చుంటూ కూతుర్ని అడిగాడు లక్ష్మీపతి.

'అందరి భోజనాలూ అయినయ్యా, అమ్మా?'

శ్యామల ఒక నిముషంసేపు వూరుకుని అంది 'అయినయి నాన్నా! పెద్దన్నయ్య రాలేదు' అంది.

లక్ష్మీపతి ఉలిక్కిపడ్డాడు.

వెంటనే సర్దుకుని 'నాకోసం ఎవరైనా వచ్చారా?' అని ప్రశ్నించాడు.

ఇంటద్దెకోసం కాశీపతిగారు రెండుసార్లు మనిషిని పంపారు. సుబ్బిశెట్టి సాయంత్రం వచ్చి వెళ్ళాడు. పాలవాడు మళ్ళీ గొడవచేశాడు నాన్నా! అందరూ అసహ్యంగా మాట్లాడారు' అంది శ్యామల.

'ఔను. వాళ్ళకి మనం డబ్బివ్వాలిగదూ రేపయినా ఇచ్చెయ్యాలి, డబ్బు రాగానే.'

'ఈపూటకి పక్కింటివాళ్ళని అడిగి బియ్యం అప్పు తెచ్చి వండాను. సుబ్బిశెట్టి అరువు యివ్వనన్నాడు. అమ్మ ఇప్పటివరకూ నిన్నే అడిగి యిప్పుడే పడుకుంది నాన్నా!'

'ఊ. దానికి వొంట్లో ఎలా వుంది? డాక్టరు దగ్గరకు వెళ్ళి ఏదయినా మందు తెచ్చావా?'

'రాజా వెళ్ళాడు, ప్రొద్దున 'ఫీజు' ఇవ్వలేదని వాళ్ళు విదిలించి కొట్టారట! మందూ లేదు గిందూలేదు పొమ్మన్నారట!'

'అహఁ. రేపు 'ఫీజు' కట్టేద్దాంలే. అన్నట్టు పెద్దన్నయ్య ఎందుకు రాలేదు? చంద్రానికి నామీద కోపం వచ్చిందామ్మా?'

శ్యామల తల అడ్డంగా వూపింది ఈ మధ్య చంద్రం సరిగా ఇంటికి రావటం లేదు.

'అతని జీతం కట్టలేదని మేష్టరు తిట్టారట! పొద్దున స్కూల్నుంచి వచ్చి ఏడ్చాడు. రేపట్నుంచి బళ్ళోకి రానన్నాడట.'

'అహఁ. వాడి జీతమూ రేపే కట్టేద్దాం కాశీపతీ, సుబ్బిశెట్టీ అప్పులుకూడా తీర్చాలి. చిట్టీ, రాజా ఏమయినా అల్లరి చేశారా?'

'చిట్టికి పూలపరికిణీ తెస్తానన్నావని ఇప్పటిదాకా ఎదురుచూసింది. రాజా బట్టలు కూడా చిరిగిపోయ్యాయి నాన్నా!'

'ఇదిగో తెద్దామనుకున్నాను. డబ్బు చేతి కందలేదు. రేపయినా తేవాలి'.

లక్ష్మీపతి భోజనం ముగించి లేచాడు.

'మీ అయ్యన్నగ్గర్నుంచి ఉత్తరమేమయినా వచ్చిందా? నువ్వు రాసిందానికి అల్లుడు జవాబు రాయలేదా?'

లేదన్నట్టు తల అడ్డంగా వూపింది శ్యామల. వెంటనే కన్నీళ్ళు దాచుకోవటానికి గుమ్మం అవతలకి వెళ్ళింది.

చెయ్యి కడుక్కుని, తుండుగుడ్డకి తుడ్చుకుంటూ హాల్లోకి వచ్చాడు లక్ష్మీపతి.

హాల్లో మంచాలమీద పడుకుని రాజా చిట్టీ నిద్రపోతున్నారు. పక్కింటివాళ్ళ గడియారం పది గంటలు కొట్టింది.

వరండాలో పడుకున్న రవి నిద్రలో కలవరిస్తున్నాడు. ఆప్యాయత, ప్రేమా నిండిన కళ్ళతో కాసేపు వాళ్ళని చూస్తూ నిలబడి, తర్వాత పార్వతమ్మ మంచందగ్గరకి వెళ్ళాడు, వెనక వరండాలోకి, లక్ష్మీపతి.

అతని అడుగుల చప్పుడువిని పార్వతమ్మ కళ్ళు తెరిచి చూసింది. మంచం 'పట్టె' మీద కూర్చున్నాడు లక్ష్మీపతి. వాడిపోయిన పువ్వులాగా వుంది పార్వతమ్మ. శరీరం మంచంమీద అస్తిపంజరంలాగా వేళ్ళాడుతూ పడివుంది. కళ్ళుమాత్రం లక్ష్మీపతిని తమకంతో చూస్తున్నాయి. ఆమెచూపులో స్నేహం నిండివుంది.

'ఒంట్లో ఎట్లావుంది?' అని అడిగాడు లక్ష్మీపతి.

'భోజనం చేశారా?'

'ఆఁ. నీ వొంట్లో ఎట్లా వుంటుం టున్నాను.'

'మీరు ఈ మధ్యన నీరసించి పోతున్నారు. ఇంట్లో ఇబ్బందులు ఎప్పుడూ వుండేవేగా? వాటిని గూర్చి ఆలోచించి బెంగపెట్టుకుంటున్నారా?' అంది పార్వతమ్మ, నీరసంగా. అంతేగాని, తనవొంట్లో ఎట్లావుందో చెప్పనేలేదు. లక్ష్మీపతి నవ్వాడు.

'అక్కడ ఈ మాత్రానికేనా? వెధవది డబ్బు చేతికందనీ. అన్నీ 'సెటిల్' చేసేస్తాను. అల్లుడికి ఇవ్వాల్సిందేదో ఇచ్చేసి శ్యామల్ని దర్జాగా అత్తవారింటికి పంపుదాము. అందరి బాకీలూ తీర్చేస్తాను. మంచి ఇల్లు కట్టుకుందాము. హైదరాబాదువెళ్ళి పెద్ద డాక్టర్లకి చూపిస్తాను నిన్ను. నీ జబ్బు నయమవుతుంది. నువ్వు మళ్ళీ మామూలు మనిషి వవుతావు. మన చంద్రాన్ని 'లిజీవెన్'తో పెడదాము. మంచి కోడళ్ళని చూసి ఎన్నిక చేద్దాగాని. వాళ్ళు పరిచర్యలు చేస్తూవుంటే మనిద్దరం [illegible] చెట్లమధ్యన కూర్చుని కబుర్లు చెప్పుకోవాలి. అన్నట్టు పిల్లల్ని కూడా వొకదారి ఏర్పరచి, మనదగ్గిరే వుంచుకోవాలి. కొడుకులూ, కూతుళ్ళూ మనదగ్గిరే వుండాలి. మరిచిపోయాను. రాజా చిట్టీ స్కూలుకి వెళ్ళటానికి ఈలోగా చిన్న కారుకొని డ్రైవర్ని పెట్టాలి. వింటున్నావా పార్వతీ...'

పార్వతమ్మ తృప్తిగా వూపిరి పీల్చింది. భర్తవంక ఆనందంగా చూసింది.

'ముందు ఆ బాకీలు తీర్చేసి చిన్న అల్లుడికివ్వాల్సిందిచ్చేసి శ్యామల్ని అత్తవారింటికి పంపెయ్యండి. అన్నట్టు పెద్దవాళ్ళని కూడా మర్చిపోకూడదు' అంటూ వొరిగింది పార్వతమ్మ.

'ఇదుగో డబ్బు చేతికందనీ. ఆ గొడవలన్నీ నీకెందుకు? విశ్రాంతిగా వుండు. అవన్నీ చూసుకోవటానికి నే నున్నాను కదా! నీ వంట్లో కూడా బాగాలేదు మరి!' అంటూ చిటికె వేసి పార్వతమ్మని మందలించాడు లక్ష్మీపతి. చూపుడువేలితో పార్వతమ్మ నుదుటిమీద చెమట తుడిచి, ఆప్యాయంగా బుజం తట్టాడు మృదువుగా.

పార్వతమ్మ తృప్తిగా శ్వాస పీల్చింది. లక్ష్మీపతిని తల్చుకున్నప్పుడు ఇందుకే ఆమెకి కొండంత బలం వస్తుంది. బాధలు అన్నీ దూరంగా తొలగిపోతాయి.

కాస్సేపటికే పార్వతమ్మ తిరిగి నిద్రలోకి జారుకుంది.

కొన్ని నిముషాలు ఆ [illegible] గుడ్డిదీపం వెల్తురులో పార్వతమ్మ మొహం వంకే చూస్తూ కూర్చుండిపోయాడు లక్ష్మీపతి.

'పార్వతి ఈ మధ్య మరీ అస్తిపంజరంలా తయారయింది. ఎంత బాధయినా లోలోపలే దిగమ్రింగుతుంది గాని పైకి చెప్పదు. కాని తను దిగజారి పోతున్నదని నాకు తెలుసు. మంచి డాక్టరుకి చూపించాలి, డబ్బు చేతికందగానే. వెధవడబ్బు పార్వతికంటె నాకు ఏదీ ఎక్కువ కాదు' అంటూ గొణిగేడు లక్ష్మీపతి.

మెల్లిగాలేచి చప్పుడుకాకుండా హాల్లోకి నడిచివచ్చాడు లక్ష్మీపతి. శ్యామల ఎదురయింది.

'మధ్యాహ్నం ఈ ఉత్తరం వచ్చింది నాన్నా!' ఉత్తరమూ, కళ్ళజోడూ అందించింది శ్యామల. అందాకట్నుంచి లక్ష్మీ

తిని గమనించలేదు; కాని శ్యామలగుండె లోని దిగులు మొహంలో స్పష్టంగా కనబడింది లక్ష్మీపతికి. ఆ ఉత్తరమందుకుంటూ వున్నప్పుడు కూతురిమీద జాలితో మనస్సు బరువుగా అయింది.

'ప్రొద్దుపోయింది చంద్రం వస్తే నేను తలుపు తీస్తానులే. మళ్ళీ రేపు ప్రొద్దున్నే లేవాలి. ఇక నువ్వువెళ్ళి పడుకో తల్లీ!' అన్నాడు లక్ష్మీపతి. వరండాలో మంచం దగ్గర మంచినీళ్ళుపెట్టి, శ్యామల వెళ్ళి పడుకుంది.

'పిచ్చిపిల్ల! ఊర్మిళాదేవిలాగా దుఃఖం దిగమింగుతూంది. నోరువిప్పి చెప్పదు. సుఖంగా భర్తతో కాపురం చేసుకోవాల్సిన పిల్ల. దానిబాధ తనకి తెలియదా? డబ్బు చేతికందగానే దర్జాగా వాళ్ళడబ్బు మొహానకొట్టి శ్యామల్ని అట్టహాసంగా అత్తవారింటికి పంపించాలి' అనుకున్నాడు లక్ష్మీపతి.

ఉత్తరం చింపి, గూట్లోదీపం దగ్గర పెట్టి చదువుకున్నాడు. లక్ష్మీపతికి పెద్దల్లుడు రాశాడు. 'పండగకి రావాలని మీ అమ్మాయి ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నదట! నేను రాకపోతే తను ఒక్కతీ రాలేనంటున్నది. మీరు పెళ్ళినాడు ఇస్తానన్న గడియారం ఇంకా ఇవ్వనే లేదు. ఇప్పటికి ఎన్నో వాయిదాలు అయ్యాయి. ఈ సారయినా అది ఇవ్వటం వీలయితేనే నేను రావటం పడుతుంది. ఏ సంగతి తెలుపుతూ వెంటనే జవాబురాయండి' అంటూరాశాడు.

లక్ష్మీపతికి అల్లుడిమీద జాలి వేసింది.

'పాపం! ఏ వయసులో సర్దా ఆ వయసులో వుంటుంది. అతనికి గడియారం ఇస్తామన్నమాట నిజమే. డబ్బు చేతికందగానే అతని ముచ్చట తీర్చాలి. మంచిది వెలగలది అయిన గడియారం కొనిపెట్టాలి' అనుకున్నాడు లక్ష్మీపతి. పడుకుందామనుకుంటూండగానే, బయట గేటుదగ్గర తెల్లగా ఎవరో కదల్టం గమనించాడు లక్ష్మీపతి.

'ఎవరది?'

'నేనండి కాశీపతిగారి తాలూకు. ఇంటికెళ్ళా మీరున్నారేమో చూద్దామని వచ్చాను.'

'అహా. ఏమిటి విశేషం?' లక్ష్మీపతి గేటు దగ్గరకు నడిచాడు.

'ఇందాక మీ కోసం రెండుసార్లు వచ్చి వెళ్ళాను. కాశీపతిగారు డబ్బుకోసం పంపించారు. తనకి వ్యవహారం విషయంలో మొహమాటం లేదనీ ఇప్పటికే అనేక వాయిదాలు అయ్యాయనీ, ఇక ఆగదల్చుకోలేదని చెప్పమన్నారు. వారిడబ్బు ఈ వారంలోనన్నా కట్టేయ్యకపోతే 'మర్యాద' దక్కదని చెప్పమన్నారు.'

లక్ష్మీపతి నవ్వాడు. పొలమారింది. కళ్ళమ్మట నీళ్ళవచ్చాయి. ఆ వ్యక్తి భుజం మీద చెయ్యేసి అన్నాడు 'పిచ్చోడా! వారం దాకా ఎందుకోయి? డబ్బు చేతికందగానే నేను రేపేవచ్చి వారిబాకీ 'మస్తు'గా చెల్లు వేయిస్తాగా. ఆ సంగతి వారికిచెప్పు.'

ఆ మనిషి వెళ్ళిపోయాడు.

గేటువేసి వెనక్కితిరిగిన లక్ష్మీపతిని వీధిలోంచి సుబ్బిశెట్టి పిల్చాడు.

'ఏమిటి సెట్టిగారా? కొట్టుకట్టేసి ఇంటికెళ్తున్నారా?'

తన భారీశరీరం వూపుకుంటూ దగ్గరకొచ్చాడు సుబ్బిశెట్టి.

'అవును పంతులుగారూ! వున్నమాట అనాలంటే నేను మీ చుట్టూ తిరగలేక చచ్చిపోతున్నాను. మాకూ, డబ్బు తిరగాలి కదా?'

'అవునవును అన్నట్టు మీ అబ్బాయికి ఈ మధ్య మళ్ళీ జబ్బు తిరగబెట్టిందట! ఇప్పుడెలావుంది?'

సెట్టి విసుక్కున్నాడు.


'అడ్డమయిన తిరుగుళ్ళూ తిరిగితే ఎవడేమనా అంతే అదాడికర్మ! ఇంతకీ నా బాకీ సంగతెప్పుడండి. పంతులూ! నన్ను ఇట్లా తిప్పితే ఎట్లా?' నిష్ఠూరం చేస్తూ తిరిగి తన పాయింటుకి వచ్చాడు సుబ్బిశెట్టి.


'అదా? భలేవాడివేనయ్యా! మరీ మొహమాటం లేకుండా మాట్లాడుతావే! డబ్బు చేతికందనీ. రేపేవచ్చి చెల్లువేయిస్తాను. సరేనా? తప్పకుండా వస్తానని చెబుతున్నాగా?' అన్నాడు లక్ష్మీపతి, నవ్వు పులుముకుంటూ. గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు సుబ్బిశెట్టి.

గేటువేసి లోపలికొచ్చాడు లక్ష్మీపతి. వీధిలో నలుగురు కుర్రాళ్ళు మాట్లాడుకుంటూ వస్తున్నారు.

వాళ్ళల్లో చంద్రం కూడా వున్నాడేమో నన్న ఆశ మనస్సులో మెదిలి లక్ష్మీపతి వాళ్ళని అట్లాగే చూస్తూ నిలబడి వుండిపోయాడు. కుర్రాళ్ళు వెళ్ళిపోయారు. వాళ్ళలో చంద్రంలేడు.

చంద్రం ఈ మధ్య తండ్రితో మాట్లాడటం లేదు. ముభావంగా వుంటున్నాడు. సరిగా ఇంటిపట్టున వుండటం లేదు. వేళకి భోజనానికి రాడు. రెండు దినాల్నుంచి




'మీనా' డీజిల్ ఇంజన్
6 H.P. 650 R.P.M.
ఉత్పత్తిదారులు :—
శ్రీ తిరుమలై ఇంజనీరింగ్ కార్పొరేషన్,
191, శివాజి ఉద్యమ నగర్,
కొల్హాపూర్, (మహారాష్ట్ర)
ఆంధ్రప్రదేశ్‌లో జిల్లావారి ఏజెంట్లు కావాలి

# బింబ ప్రతిబింబాలు

అసలు ఇంటి వయిపే తొంగిచూడలేదు. విశృంఖలత అతన్ని వశపర్చుకుంది, ఈ మధ్య. స్వతహాగా అట్లాంటివాడు కాదుమరి! చంద్రం అచ్చం లక్ష్మీపతి పోలికే. కాకపోతే కాస్త వుద్రేకం పాలు ఎక్కువ. వయస్సులో వున్నాడుగదా!

ఏడాదిక్రితం 'ఎస్సెల్సీ' నాలుగోసారి తప్పి, అప్పట్నుంచి ఇంట్లోనే కూర్చుంటున్నాడు. చంద్రంకూడా ఏదయినా చిన్న వుద్యోగం చూసుకుంటే తనకి కాస్త వూపిరాడి వస్తుంటుందిగదా అని ఆశపడ్డాడు లక్ష్మీపతి.

కాని తనకి ఆ వుద్దేశ్యం లేదని కచ్చితంగా చెప్పేశాడు చంద్రం.

'వ్యాపారం పెడతాను. వెధవ 'లెక్కలురాసే వుద్యోగాలు' చెయ్యటం నావల్లకాదు. నాకు ఒక పదివేలు కావాలి' అని అడిగాడు తండ్రిని చంద్రం.

లేదనలేదు లక్ష్మీపతి. దీనికే కాదు; ఏ విషయానికైనా 'లేదు, కాదు' అన్న మాటలు లక్ష్మీపతి నోటినుంచి రావు.

'అట్లాగే లేరా. డబ్బు చేతికందగానే చూద్దాం. రేపు డబ్బురాగానే ముందు నీకు పడేస్తాను. సరేనా?' అన్నాడు. అది జరిగి దాదాపు సంవత్సరమయింది.

భార్యా, కొడుకులూ, కూతుళ్ళూ, అల్లుళ్ళూ—వీళ్ళందరూ తనమీద ఆధారపడి వున్నారు. తన కుటుంబానికి తను పునాదిరాయి వంటివాడు. వారి కోరికలకీ, కలలకీ అన్నిటికీ తానే ఆధారం. ఆ బాధ్యతని గుర్తించాడు లక్ష్మీపతి. తన బాధ్యతని అందరికీ సంతృప్తి కలిగేలా నిర్వర్తించాలనికూడా లక్ష్మీపతి కుతూహలమున్నా.

లక్ష్మీపతికి తల్లిదండ్రులు కొండంత ఆస్తిని యిచ్చిపోయారు. చిన్నదైనా నిక్షేపంగా ముచ్చటయిన ఉద్యోగం. అన్ని విధాలా భర్త ఇష్టానుసారం నడుచుకునే భార్య పార్వతమ్మ. కడుపులో మజ్జిగ కదలకుండా కాలం గడిచిపోతుంది లక్ష్మీపతికి. కాని...

వ్యసనాలు అన్నీ అంతే. మొదటసరదాగా మొదలయి, ఆ తర్వాత అలవాటైకూర్చుని ప్రాణం మీదికి తెచ్చిపెడ్తాయి. బుద్ధిమాంద్యం కలిగిస్తుంది. యుక్తాయుక్త విచక్షణ నశింపచేస్తుంది. వ్యసనం దుష్టస్వభావం గలది. కనుక దాన్ని ఎప్పుడూ దూరంగానే వుంచాలి.

ఆ విషయం లక్ష్మీపతి గ్రహించే టప్పటికి చెయిజారి పోయింది.

అప్పటికి తల్లిదండ్రులు సంపాదించి యిచ్చిన ఆస్తికి 'మంగళం' పాడటం అయిపోయింది. గుడ్డిలో మెల్ల అన్నట్లు ఆ సమయానికి ఆడపిల్లల పెళ్ళిళ్ళు అయిపోయేయి. ఏనాటికయినా చెయిజారి పోయిన తన ఐశ్వర్యం తిరిగి తను సంపాదించగలననే ఆశ లక్ష్మీపతికి వుంది. పార్వతమ్మ తప్ప ఎవరూ లక్ష్మీపతిని అర్థం చేసుకోరు.

తాతల్నాటి ఆస్తిని తగలబెట్టి సంసారాన్ని ముంచేశాడని లక్ష్మీపతిమీద చంద్రం కోపం. పదివేలు కావాలని అడిగితే 'రేపు' అంటాడుగాని అసలు సంగతి ఎందుకు చెప్పడు. తను ఇస్తానన్నాక సంవత్సరం పోయిందని 'తన'కీ తెలియదా? లేక ఇవతలివాళ్ళు పిచ్చివాళ్ళని ఆయన ఉద్దేశ్యమా? చంద్రం అందుకే తండ్రిని నిలదీశాడు, మూడ్రోజుల క్రితం—


'మీకు డబ్బు ఎప్పటికి చేతికందుతుంది? ఉన్నసంగతి చెప్పితే నామోషీనా? ఇట్లా ఎందుకు నన్ను ఎండమావులవెంట పరుగెత్తిస్తారు?' అని.

'అదేరా చూస్తున్నాను. రేపు డబ్బు చేతికందగానే, ఇస్తానుగా.'

'డబ్బు మీకు ఎక్కణ్ణుంచి అందాలి? ఎవరన్నా ఇవ్వాలా? బాంకులో చెక్కు మారాలా? లేక కోర్టులో వ్యాజ్యం పరిష్కారమై 'ఎస్టేటు' కలుస్తుందా?' ఆ మాటలు పరుషంగానే అన్నాడు చంద్రం.

కొడుకు తనని ఇలా నగ్నంగా నిలదీయటం లక్ష్మీపతికి చికాకు కలిగింది. అందుకే మాట్లాడకుండా వుండిపోయాడు లక్ష్మీపతి.

అప్పట్నుంచి మొదలు. చంద్రం అట్లా ప్రవర్తిస్తున్నాడు. లక్ష్మీపతికి చంద్రం మీద జాలి కలిగింది. తను ఆస్తిని నాశనం చేసిన సంగతి నిజమే. కాని తను కావాలని అట్లా చెయ్యలేదు. కుటుంబం ఇట్లా అయిపోవటం ఆర్థికంగా చితికి పోవటం తనకుమాత్రం సంతోషం కలిగిస్తుందా? కాని అట్లా అయిపోయింది,

నాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్

రు. 320/- విలువగల ప్రపంచ ప్రఖ్యాతిగల 'ఎన్‌కార్డ్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రు.10/- వంతున నాయిదాలపై చెల్లించి పొందండి. ఇండియాలోని ప్రతి పట్టణ, పల్లెలకు పంపెదము. వ్రాయండి.
JAPAN AGENCIES, (AP 10)
Post Box 1194, Delhi-6.

ఉచితము! ఉచితము!!
తెల్లమచ్చలు
మా ప్రఖ్యాతివహించిన 'డాగ్‌సాఫ్' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చలు తెలుపుదనం, కొన్నిరోజుల్లోనే సమూలంగా నాశనం చేయు శక్తిగలది. ఉచితంగ ఒక పాకెట్ మందు ఇవ్వబడును. నకిలీమాని మోసపోకండి
Western India Co (V N.)
P. O. Katri Sarai (Gaya)

జరిగిన తన కారణం. అయిపోయినదాన్ని గురించి ఇప్పుడు బాధపడి ప్రయోజనమేమిటి? జరగాల్సిందాన్ని గూర్చి యోచించాలి.

ఈ నాటికీ డబ్బు సంపాదించాలనేగా తన తాపత్రయం. ప్రతిసారి విడవకుండా చెయ్యవలసిన ప్రయత్నాలు చేస్తున్నాడు, అన్నియిపోచేసి. తన ప్రయత్నలోపం లేదని తృప్తిపడుతున్నాడు.

పెద్దల్లుడికి గడియారం ఇవ్వాలి. 'కట్నం'తో ఇంకా యివ్వాల్సివున్న సొమ్ము ఇచ్చి శ్యామలని అత్తవారింటికి పంపాలి. చంద్రానికి పదివేలూ ఇవ్వాలి. పార్వతమ్మకి బాబ్బు నయమవాలి. బాకీలన్నీ తీరాలి. ఇల్లూ—కారూ కావాలి. అన్నిటికీ డబ్బు కావాలి. డబ్బు చేతి కందితే అన్నీ సవ్యంగా, అందరికీ తృప్తికరంగా పరిష్కృంపబడుతయ్!

విఘ్నలన్నయినా 'ధనలక్ష్మి' తన గుమ్మం ముందు నిలబడి తలుపు తట్టుతుందని లక్ష్మీపతి విశ్వాసం. తిరిగి తను ధనవంతుడవుతాడనీ సుఖసంతోషాలు ఆ ఇంట వెలకొంటాయనీ అతని నమ్మకం. ఆ నమ్మకమే అతనికి కొండంత బలం. డబ్బు చేతి కందుతుంది. అన్ని వ్యవహారాలూ 'సెటిల్' అవుతాయి.

బట్టలు లవటం మార్చేసి, మంచి నీళ్ళు తాగి పడుకున్నాడు లక్ష్మీపతి. సుఖంగా నిద్రపట్టింది. నిశ్చింతగానే నిద్రసుఖం అనుభవించాడు. గురక కొడుతూ నిద్రాదేవి కౌగిట్లో ఇమిడిపోయాడు లక్ష్మీపతి. తెల్లవారగానే ఎదుర్కోవలసిన సమస్యలు అన్నీ గాలిబుడగల్లా అతని స్మృతిపథంనుంచి తొలగిపోయాయి.

తెల్లవారు ఝామున నాలుగున్నరదాకా దివ్యమైన అందమయిన కలలు కన్నాడు లక్ష్మీపతి.

లాటరీతో లక్షరూపాయలు బహుమతి వచ్చిందట! అదిపెట్టి సుబ్బరాజు వాళ్ళతో షేకాడి ఇంకో లక్ష రూపాయలదాకా సంపాదించాడట? అల్లుడి కివ్వవల్సిన మొత్తానికి రెండింతలువేసి శ్యామల్ని అత్తవారింటికి పంపాడట! పెద్దల్లుడికి మంచి ఖరీదయిన గడియారం కొనిపెట్టాడుట? కాశీపతికి, సెట్టికి ఇవ్వాల్సిన బాకీలు తీర్చేశాడట! చంద్రం పదివేలు తీసుకుని


లాభదాయకం, అధునాతనం అయిన చిన్న తరహా
కుటీర పరిశ్రమ కొద్ది పెట్టుబడితో ప్రారంభించండి.

కొద్ది పెట్టుబడితో పూర్తి కాలికంగాకాని, సహాయ పరిశ్రమగా కాని లఘు పరిశ్రమ ప్రారంభించ దలచుకున్నవారు 'అధునాతన కుటీరపరిశ్రమలు' అన్న తెలుగు గ్రంధాన్ని (రెండవ ముద్రణ) చదవాలి. లాభదాయకమైన లఘుపరిశ్రమలు, ముడిపదార్థాలు దొరుకు చోట్లు, యంత్రాలను వాయిదాల పద్ధతిని తెప్పించుకోవడం, లఘు పరిశ్రమలకు ప్రభుత్వసహాయం వగైరా యిన్నో విషయాలు దీన్లో వున్నాయి. 906 పుటలు; 350 బొమ్మలు; గుడ్డ బైండ్ ప్రతిధర రూ. 15-50, తపాల ఖర్చు రూ. 2-00 ఇతర ప్రతులు : ఇంగ్లీష్, మరాఠీ రూ. 15-50; హిందీ రూ. 16-00. గుజరాతీ, మలయాళం, తమిళం, కన్నడం రూ 13.

COTTAGE INDUSTRY (AWJ-84) P. B. 1262 Behind Recruiting office
Near Red Fort, Subhash Marg Crossing, Delhi-6. Telephone: 262835.






మంచి అభిరుచిగల వారికి
పంకజ్
మూడు రత్నాలను అర్పిస్తోంది!
• పంకజ్ సాండల్ డీలక్స్ • పంకజ్ సాండల్
• పంకజ్ బృందావన్
సాటి లేని పరిమళం, మేటి రకం.
ఉన్నత అభిరుచులు గల వారిని
సంపూర్ణంగా తృప్తి పర్చగలవు.
పంకజ్ సోప్సు అండ్ ఆయిల్ మిల్సు
కొచ్చిన్
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్సు:
మెసర్సు కె. వి. నారాయణ రావు అండ్ సన్సు
పి. బి. నెం. 16, విజయవాడ-1
GP-P1-10

వ్యాపారం పెట్టాడట! అందమయిన మేడ కట్టించాడట! చిట్టి, రాజా స్కూలుకి కారులో వెళ్ళివస్తున్నారట! మేడముందు అందమయిన తోటలో మొక్కల మధ్య కుర్చీలు వేసుకుని సంతోషంగా, ఆరోగ్యంగా వున్న తనూ పార్వతమ్మా నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఆ సమయంలో, తెల్లవారుఝామున నాలుగున్నరకి వీధిలోంచి ఎవరో పిలవటంతో కళ్ళు నులుముకుని లేచాడు లక్ష్మీపతి. కల కరిగిపోయింది.

'లక్ష్మీపతి! లక్ష్మీపతీ!'

'ఎవరది?' అని మంచంమీంచి లేచి గేటు దగ్గరకు నడిచాడు లక్ష్మీపతి.

'నేను జగపతిని'

జగపతి ఆవేళప్పుడు అక్కడికి రావటం లక్ష్మీపతి ఆశకి కొత్త చిగురు తొడిగింది. జగపతికూడా లక్ష్మీపతిలాగా ఆశావాదే. ప్రతి 'లాటరీ'కి కట్టటం — అప్పయినా చేసి — ఇద్దరి హాబీ. ఇద్దరూ పేకాటలో చితికిపోయినవారు, అదనంగా స్నేహితులు కూడా.

రెండ్రోజుల్నించి లాటరీ ఫలితాలు వస్తాయనుకున్నారు. ఆ సంగతి మర్చిపోయి నిన్నటిరోజున లక్ష్మీపతి అక్కడికి వెళ్ళలేదు. తను కోరుకుంటున్నట్టుగానే 'ధనలక్ష్మి' తన గుమ్మం ముందుకి వచ్చి నిలబడిందేమో నన్న ఆలోచన వచ్చి సంతోషం విద్యుత్తులా వ్యాపించి లక్ష్మీపతి నరాలు పులకితమయ్యాయి. లాటరీలో తనకి ప్రైజు వచ్చిందని చెప్పటానికే జగపతి పనిగట్టుకుని ఈ వేళ వచ్చాడా!?

లక్ష్మీపతి గబగబా గేటుదగ్గరకు నడిచాడు.

'జగపతీ!' సంతోషంగా పలకరించాడు లక్ష్మీపతి. జగపతి అందించబోయే వార్త కోసం అతని హృదయం ఆతురతతో ఎదురు చూస్తోంది.

'లేవేరా! మీ చంద్రాన్ని తీసుకు వచ్చాను.' అన్నాడు జగపతి. అప్పటిదాకా ఆ విషయం గమనించని లక్ష్మీపతి, జగపతి భుజాలమీద వేలాడుతూవున్న మరొక వ్యక్తినిచూసి తెల్లబోయాడు! భయపడ్డాడు!

'ఏం? ఏమయింది!!' హడలి పోయాడు లక్ష్మీపతి.

# బింబ ప్రతిబింబాలు

'అదుర్దా పడాల్సినది లేదులే. చంద్రం రెండు రోజుల్నించి సుబ్బరాజు గదికి వెళ్ళి పేకాట ఆడుతున్నాడట! ఎవరో స్నేహితుల దగ్గర అప్పుచేశాడట! అంతా పోగొట్టుకున్నాడట! దైన్యం ఉక్రోషంగా మారిందట. ఆ సుబ్బరాజు వాళ్ళముఠాతో తగువు పెట్టుకున్నాడట. పనిమీద 'స్టేషను'కి వెళ్తూ ఒకసారి తొంగిచూద్దా మనిపించి నేను అప్పుడే అక్కడికి వెళ్ళాను. కాని అప్పటికే అంతా అయిపోయింది. వాళ్ళు నలుగురు కలిసి ఇతణ్ని వొంటరివాణ్ణి చేసి కొట్టారు.' జగపతి అన్నాడు.

లక్ష్మీపతికి కళ్ళు చెమ్మగిల్లాయి.

జగపతి సాయంచెయ్యగా చంద్రాన్ని చేతులమీద తీసుకెళ్ళి వరండాలో తన మంచంమీద పడుకోబెట్టాడు. పంచ చింపి నీళ్ళలో తడిపి, తలతుడిచి కట్టుకట్టాడు, గాయం తగిలినచోట. దీపం వెల్తురులో చంద్రం తలకి తగిలిన గాయం ఎర్రగా మెరిసింది. చంద్రం బాధగా మూలిగి ఒకసారి తండ్రిని చూసి తిరిగి కళ్ళు మూసుకుని పడుకున్నాడు.

'తెల్లారగానే డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళు. పెద్ద గాయం కాదు కంగారు పడకు. చంద్రం ఇలా ఎప్పుడూ చెయ్యలేదు. పైగా అప్పులుకూడా చేసి ముందుకు దూకాడు! నాకు ఆశ్చర్యంగా వుంది! ఇదేం కొత్త అలవాటు? గట్టిగా చివాట్లెయ్యి. నేను వస్తాను లక్ష్మీపతీ!' అని జగపతి వెళ్ళాడు.



ఈ సగం - నాకయితే రెండు బాగా బాగుంటాయి! నీకు ఒక జానెడు కైనా చాలడంటున్నాడు టైలరు!!

ఆ కొడుకుని చంద్రాన్నిప్పుడు అర్థం చేసుకోవాలని జగపతి ఉద్దేశ్యం. బాధతో మూల్గుతున్న, కొడుకు ప్రక్కనే కూర్చుని వున్న లక్ష్మీపతి గద్గద స్వరంతో తనకి తానే చెప్పుకున్నాడు.

'తెల్లవారగానే చంద్రాన్ని హాస్పటల్‌కి తీసుకెళ్ళాలి. ఎంత హాస్యగా వుంది? ఇదంతా నా గురించే అయింది. అసలు చంద్రం అడగ్గానే వాడికి పదివేలూ ఇచ్చేస్తే వాడికి ఏదో ఒక వ్యాపారం ఏర్పడి వుండేది. అప్పుడు వాడు ఇట్లా అడ్డదారి త్రోవలు తొక్కివుండేవాడు కాదేమో! చక్కగా వ్యాపారం నిర్వహించుకునే వాడు! చంద్రం కోరికలో అసమంజసం ఏమీ లేదు. వాడి కోరికని తీర్చటం తండ్రిగా తనకి కర్తవ్యం. రేపు డబ్బు చేతి కందగానే వాడికి ముందు పదివేలూ ఇవ్వాలి' అని.

తూర్పుదిక్కున తెల్లగా అవుతున్నది. కోళ్ళు గొంతెత్తి కూస్తున్నాయి! చల్లగా చిరుగాలి వీస్తూ ఆహ్లాదకరంగా వుంది. శ్యామల లేచి వెనుక గుమ్మం దగ్గర చీపురుతో వూడుస్తున్నట్లు శబ్దం వినిపిస్తున్నది.

అప్పటివరకూ అలాగే కొడుకు దగ్గర కూర్చుని అతని మొహంలోకే చూస్తూ వుండిపోయాడు లక్ష్మీపతి. ఆ కంటి తనే వాకటి రెండుసార్లు తనని తాను మూసుకోవటానికి ప్రయత్నించాడు; కాని అతని ప్రయత్నం నెరవేరలేదు. చంద్రానికివ్వదలచుకున్న పదివేలూ తనదగ్గర లేదన్న సత్యాన్ని లక్ష్మీపతి మరిచే పోయాడు.

తిరిగి తెల్లవారింతసి, తను ఎన్నోళ్ళైన వలసిన సమస్యలు తిరిగి ఎదురు నిల్చాయని లక్ష్మీపతి భయపడలేదు.

అతనిలో, చిన్నదీపం మినుకు మినుకుమంటూ చిక్కటి చీకటితో పెనుగులాడుతూ ఆశారేఖ వెలుగుతూంది.

ఏ క్షణాన్నయినా తనడబ్బు అందుకుంటాడని అప్పుడు అన్ని సమస్యలూ పూర్తిగా పరిష్కరింపబడుతవని లక్ష్మీపతి నమ్మకం. ఆ నమ్మకమే లక్ష్మీపతిని పడిపోకుండా నిలబెట్టింది. మనస్సులో చిన్నారాని నిర్మించుకుని అందులో ఆనందంగా లక్ష్మీపతి వుండేటట్లు దోహదం చేసింది.

కంటకావృతమైన జీవితానికి భయపడ్డ

పెరికివాడై పారిపోకుండా చేసింది. దిగులుతో కుంగి కృశించకుండా నిలబెట్టింది.

కాని అతని ఆశకి ఆధారం ఏమయినా వుందా ? అంటే అవునని చెప్పటానికి సందేహించక తప్పదు. ఏక్షణాన్న వచ్చి ధనలక్ష్మి గుమ్మం ముందు నిలబడి తలుపు తట్టుతుందో అని, లక్ష్మీపతి ఆహ్వానించటానికి సర్వదా సంసిద్ధుడై ఉంటాడు. 'లక్ష్మి', చంచల అని లక్ష్మీపతి నమ్మకం. అవును. లక్ష్మి తల్చుకుంటే అసాధ్యం ఏమి లేదు.

కాని ఆ 'దృష్టి' అందరికీ లేదు. అతని చుట్టూవున్న వాళ్ళలో — ఇంట్లో వాళ్ళు, బయటివాళ్ళూ — లక్ష్మీపతితో సమంగా, భార్య పార్వతమ్మ తప్ప, మరెవరూ అడుగులు వెయ్యటం లేదు. లక్ష్మీపతి కొడుకూ, కూతుళ్ళూ, అల్లుళ్ళూ, అప్పులవాళ్ళూ — అందరున్నూ. పైగా, లక్ష్మీపతి వెనుకనే, వికృతమయిన రూపు సంతరించుకుని, 'అతని ప్రతిబింబాలు' యథేచ్ఛగా సంచరిస్తూ నగ్నంగా వికటంగా నవ్వుతున్నాయి. క్రూరంగా చూస్తూ మింగేసేట్టు మీదిమీదికి వచ్చి లక్ష్మీపతిని మట్టుపెడుతున్నాయి, వెనుక నుంచి.

దానికి చంద్రమే నిదర్శనం. లక్ష్మీపతి సంతానంలో మిగతావాళ్ళూ చంద్రాన్ని అనుసరించరనటానికీ ఆధారం లేదు. ఆ సంగతి తెలిసి కూడా లక్ష్మీపతి ధైర్యం సడల లేదు. ఆశ సన్నగిలలేదు. ఏనాటికయినా తన జీవితంలో వెలుగు నిండుతుందనీ, దాని ఎదుట ఆ ప్రతిబింబాలు ఆకృతి పోగొట్టుకుని పరారవుతాయనీ, అంతా తను ఆశించినట్టు ఆనందమయంగా, సుఖప్రదంగా, పరిణమిస్తుందనీ లక్ష్మీపతివిశ్వాసం, ధైర్యం.

ఆ విశ్వాసంతోనే, గట్టిగా వూపిరి పీల్చి, కర్తవ్య నిర్వహణకై ధైర్యంగా లేచి నిలబడ్డాడు లక్ష్మీపతి; లోకాన్ని పూర్తిగా వెలుగు ఆక్రమించుకుంటున్న ఆ తరుణంలో.

'ఒరేయ్! గవ్రాజా! కొట్టమాకురా. రేపు మానాన్న డబ్బు ఇవ్వగానే, తెచ్చి, నీ కివ్వాల్సిన మూడువందలూ ఇచ్చేస్తానంటున్నానుగా! ఒక్క రోజాకి ఆగలేవా?! డబ్బందగానే నీ బాకీ 'సెటిల్' చేస్తానంటున్నాగా?!' చంద్రం కలవరించాడు.

అది విన్న లక్ష్మీపతి ఉలికిపడ్డాడు.

# 2000 ఏళ్ల క్రితం కూడా భార్యల కర్చులు ఎక్కువే!

'అతనే పెద్దమనిషయితే ఆమె కింకా ఎక్కువే ఇచ్చేవాడు. ఇది మరీ కనీసపు మొత్తం!'

ఈ మాటలు ఎన్నేళ్ళ క్రితం అన్నవి! నిన్నటివా, మొన్నటివా, ఒక వంద సంవత్సరాల కిందవా? నమ్మండి, నమ్మకపోండి సుమారు 1700 సంవత్సరాల క్రితం భార్యలమీద అయ్యే కర్చులకి సంబంధించిన చర్చలో ఒక అంశం!

చర్చ అయిన దెప్పుడు ? ఎక్కడ ?

ఇటీవలే ఇస్రాయిల్‌లోని రమాట్ అవీవ్‌లో ఉన్న కాడ్‌మాన్ నాణ్య పురావస్తు శాలలో జరిగింది. వాతో ఈ మాటలని ఆ మ్యూజియమ్ డయిరెక్టరు అరీ కిండ్లర్ స్వయంగా అన్నారు 'మిష్నా వెలలు' అనే ప్రదర్శన మమ్మల్ని ఈ పురాతన వస్తు చర్చలో దింపింది.

—ఒక రొట్టె ఒక పొండియాన్; ఒక వనితకి ఏడాదికి కావలసిన వస్త్ర వ్యయపు మొత్తం, 12.5 సెలయిమ్...

ఇలా ఉంది జాబితా.

'ఇప్పట్లాగ ఒక వారం పది రోజుల్లో తిరిగి వచ్చేసేవాడా భర్త? జెట్ విమానాలు అప్పుడెక్కడున్నాయి? సంవత్సరం పట్టినా పట్టవచ్చు. అందుకనే మిష్నా భర్త పర్యటనలు చేస్తున్నప్పుడు భార్య అలంకరణలకి కూడా ఎంతకావాలో వివరంగా చెప్తుంది,' అన్నారు శ్రీ కిండ్లర్.

—ఒక ఎద్దు, 25 సెలెయిమ్, అని ఉంది పద్దులో.

చరిత్ర మళ్ళీ మళ్ళీ ఒకే విధంగా నడుస్తుందంటారు. ఆ పాతరోజుల్లో కూడా భర్త మరీ పొదుపు పాటిస్తే భార్య వస్త్రాలంకరణ ఆ మాత్రంగనే ఉండి ఉండేది.

**అప్పటి ఆదాయాలు, వెలలు**

చరిత్రకారులు అప్పటి ఆర్థిక వివరాలు చాలా చెప్పగలుగుతున్నారు. రొట్టెలు తయారు చేసేవారు ఒక రోజులో తమ భార్యలు సంవత్సరం పాటు చక్కగా బట్టలు కొనుక్కునేందుకు సరిపోయే మొత్తాలు సంపాదించుకునే వారుట. అయితే ఈ మొత్తాలు 'సరిపోవటం' అనేది ఆడవారి అభిప్రాయాల మీదకూడా ఆధారపడి ఉంటుంది కదా!

నాణేలు, బరువులు, ముద్రలు, చివరికి కాగితం, డబ్బు కూడా అప్పుడు ఉన్నవి, ఈ పురావస్తు ప్రదర్శనశాలలో ప్రదర్శించారు. 1962 లో సుమారు 6000 వస్తువులతో ప్రారంభం అయిన ఈ మ్యూజియమ్ (శ్రీ లియోకాడ్‌మాన్ తన నాణేలని దీనికి దానం చేశారు) నేడు 30,000 వస్తువులు కల ప్రదర్శనశాల అయిపోయింది.

ఇస్రాయిల్‌లో నాణేలు నేలమీద దొరికితే దొరికినవారు ఉంచుకోవచ్చు. కాని, తవ్వి మాత్రం తీసుకుంటే ప్రభుత్వానికి ఇచ్చెయ్యాలి.

ఇస్రాయిల్‌లో నాణేల సేకరణకి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారు. దీని వల్ల చరిత్ర పరిశోధన బాగా ముందంజ వేస్తోంది. అంతేకాదు, ఈ నాణేలకి పెద్ద నమూనాలు చేసి, వాటిని గోడలమీద అలంకరణలుగా తగిలించుకోవచ్చు.

నాణేలు చరిత్ర పరిశోధనకి, సాంస్కృతిక ప్రచారానికి, ఆర్థిక ప్రగతికి —ఎన్నిటికో పనికి వస్తాయి! కాడ్‌మాన్ ప్రదర్శనశాల సుమారు 17, 18 శతాబ్దాల క్రితం ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలుపుతోంది--భార్యల మీద భర్తలు చేసే కర్చుల వివరాలతో సహా!

— హెల్గా దడ్‌మాన్